

ముస్తాబవుతున్న ఇంటర్ ప్రిటేషన్ సెంటర్

## సందరీమణుల కోసం రామప్ప ముస్తాబు

**ఆలయ పరిసరాల్లో పనులు ముమ్మరం చేసిన అధికారులు**

వెంకటాపూర్, మే 10 : రామప్ప దేవాలయాన్ని ఈ నెల 14న మిస్ వరల్డ్ కాంపీటీటర్స్ 30 మంది సందర్శించనున్న నేపథ్యంలో ఆలయం, పరిసరాలను అధికారులు ముస్తాబు చేస్తున్నారు. కలెక్టర్ దివాకర ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. టూరిజం శాఖ, కార్పొరేషన్ల ఆధ్వర్యంలో ఇంటర్‌ప్రిటేషన్ పనులు 80 శాతం పూర్తిచేశారు. రామప్ప కాటేజీలకు రంగుల వేయించడం, బోటింగ్ పాయింట్ వద్ద మెట్ల ఏర్పాటు, రహదారిపై పార్కింగ్ టైల్స్, తదితర పనులు చేస్తున్నారు. డీపీవో దేవరాజ్ ఆధ్వర్యంలో సానిటేషన్ పనులను రామప్ప సరస్సు నుంచి ములుగు వరకు చేపట్టారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో కోతులను పట్టడం, తేనే పట్టులను తీసివేయడం, స్నేక్ కాచర్‌లతో పాములను పట్టడం చేస్తున్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యలలో శనివారం నుంచే భద్రతా చర్యలు చేపట్టి డాగ్, బాబ్ స్క్వాడ్‌లతో తనిఖీలు చేపడుతున్నారు.

## రేపటి నుంచి నాంచారమ్మ జాతర

**ఏర్పాట్లు పరిశీలించిన ఎస్సై, చైర్మన్**



జాతర ప్రాంగణంలో పరిశీలిస్తున్న ఎస్సై సతీశ్, చైర్మన్

వెంకటాపూర్, మే 10 : మండలంలోని రామంజాపూర్ గ్రామ సమీపంలోని ఎరుకల నాంచారమ్మ దేవాలయంలో ఈ నెల 12వ తేదీ నుంచి జాతర జరుగనుండగా ఏర్పాట్లను ఎస్సై సతీశ్, జాతర చైర్మన్ లోకిని రాజుతో కలిసి శనివారం పరిశీలించారు. జాతరకు మంత్రి సీతక్క, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావులు వచ్చే అవకాశం ఉండటంతో ముందు జాగ్రత్తగా ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాలని ఉత్సవ కమిటీ చైర్మన్‌కు సూచించారు. జాతరలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై జగదీశ్, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కేతిరి భిక్షపతి, ఉత్సవ కమిటీ డైరెక్టర్లు భాస్కర్, రాజు, శ్రీనివాస్, మహేశ్, సతీశ్, పరమేశ్, గణేశ్, రామకృష్ణ పాల్గొన్నారు.

## జిల్లాలో రెండు పాలిసెట్ కేంద్రాలు

ములుగురూరల్, మే 10 : రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 13న నిర్వహించే 2025 డిప్లొమా కోర్సులలో ప్రవేశానికి పాలిసెట్ ఎంట్రన్స్ పరీక్షలో భాగంగా జిల్లాలో రెండు సెంటర్లను ఏర్పాట్లు చేసినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పుల మల్లేశ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలో ఒకటి, జాకారం సోషల్ వెల్ఫేర్ గురుకులంలో మరో సెంటర్‌ను ఏర్పాటు చేశామని అన్నారు. ఈ రెండు సెంటర్లలో 720మంది పరీక్షలు రానునున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అన్ని ఏర్పాట్లును పూర్తి చేస్తున్నట్లు వివరించారు. 13న ఉదయం 11నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పరీక్ష ఉంటుందని, విద్యార్థులు 10గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్ష సమయానికి ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదన్నారు. హాల్‌టికెట్, హెచ్‌బీ పెన్సిల్, బాల్ పాయింట్ పెన్, ఎరేజర్, షార్ప్నర్ తీసుకొని రావాలని తెలిపారు.

## మధుసూదన్‌కు సన్మానం

టేకుమట్ల, మే 10 : మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన మురహరి మధుసూదన్ ఇటీవల డాక్టరేట్ పొందగా శనివారం హమాలీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తమ గ్రామానికి చెందిన వ్యక్తికి డాక్టరేట్ రావడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో బోయిని రమేశ్, బోయిని రజినీకాంత్, ప్రేమ్‌రాజ్, రాజశేఖర్, రాజు, శ్రీను, కోడూరి సారయ్య, తీగల సంపత్, కట్ల సారయ్య, గంధం మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-337056

గోదాం కావలెను
★పెద్దవంగరలోని మన గ్రోమోర్ సెంటర్‌కు పర్మినెంట్ గోదాం కావలెను. 1500–2000 Sq.fts గలది పెద్దవంగర మేన్ రోడ్ పరిధిలో కావలెను. సంప్ర: 9121044072, 91001007590.
NTW-000

FINANCIAL SERVICES
★Sharing-Properties available for Private Finance and Bank Loans around Hyderabad. Visit at KPHB Office. Ph: 7032631468.
NT-336491-All

CHANGE OF NAME
★I, DANDEBOINA MANJUPRADA, D/o. DANDEBOINA RAGHUPATHI, W/o. MADARABOINⓇ SRINIVAS (New Name) R/o H.No.3-239/36, Venkateshwara Colony, Road No. 4, 100 feet Road, Hanamkonda, Hanumakonda District-506370. T.G. Have changed my name from MADARABOINA MANJUPRADA (Old Name) to DANDEBOINA MANJUPRADA, D/o. DANDEBOINA RAGHUPATHI, W/o. MADARABOINⓇ SRINIVAS (New Name) for all future Purposes.
NTW-7712

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

# తుది దశకు సరస్వతీ పుష్కరాల ఏర్పాట్లు

**పరిశీలించిన కలెక్టర్ రాహుల్ శర్మ**



పుష్కరాల పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే

మహదేవపూర్ (కాళేశ్వరం), మే 10 : కాళేశ్వరంలో చేపట్టిన సరస్వతీ పుష్కరాల పనులు తుదిదశకు చేరుకున్నాయని కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. పుష్కరాల ప్రారంభానికి ఇంకా కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉండడంతో శనివారం ఆయన ఎస్పీ కిరణ్‌ఖరేతో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వీఐపీ ఘాట్, సరస్వతీ మాత విగ్రహం, జ్ఞానదీపం, స్టాళ్లు, పుష్కర స్నానాలు ఆచరించే నదీ ప్రాంతం, పారిశుధ్య ఏర్పాట్లు, విద్యుత్ సరఫరా, తాగునీరు, మరుగుదొడ్ల ఏర్పాట్లు వంటి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కొద్ది రోజులు. మాత్రమే సమయం ఉన్నందున రేయింబవళ్లు పనులు జరగాలని అధికారులను, కాంట్రాక్టర్లును ఆదేశించారు. సరస్వతీ మాత విగ్రహం పూలతో ముస్తాబు చేయాలని సూచించారు. బారికేడ్లు ఏర్పాటు చేయాలని, భక్తులు నదిలోకి వెళ్లకుండా ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ పనులన్నింటినీ కలెక్టర్, ఎస్పీ పర్యవేక్షించి అధికారులకు తగిన సూచనలు చేశారు. వారివెంట ఆయా శాఖల అధికారులు, ఈవో మహేశ్, సిబ్బంది ఉన్నారు.

## 20న సార్వత్రిక సమ్మె

కాటారం, మే 10 : ఈనెల 20న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బందు సాయిలు పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమ్మె పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సమ్మెకు కిసాన్ మోర్చ మద్దతు ప్రకటించింది. సాయిలు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి జాతీయ సంఘాలు తలపెట్టిన సమ్మెలో ప్రతి కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొలం చిన్న రాజేందర్, సీఐటీయూ నాయకుడు రాజయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్, ఆదివాసీ గిరిజన సంఘం నాయకుడు సురేందర్ పాల్గొన్నారు.

**సమ్మెను విజయవంతం చేయాలి**

ములుగురూరల్, మే 10 : ఈ నెల 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో రైస్ మిల్లు ఆపరేటర్లు భాగస్వామ్యులై విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన ములుగులో మాట్లాడుతూ సీఐటీయూలో రైస్ మిల్ ఆపరేటర్లు చేరినట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు సద్దాంహుస్సేన్, కలువల రవీందర్, డ్రైవర్లు శివకుమార్, రమణాకర్, శ్రీకాంత్, సంపత్, రవీందర్, రఘుపతి, రమేశ్, సూరయ్య, రఘు, శంకరయ్య, సారయ్య, కుమారస్వామి, గంగాధర్ పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడుపొద్దు

గోవిందరావుపేట, మే 10 : మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తప్పవని పస్రా ఎస్సై అచ్చ కమలాకర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపినా, వాహన కాగితాలు లేకున్నా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జాతీయ రహదారిపై ఇసుక లారీలు నిలపవద్దని, రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా ఇసుక లారీల డ్రైవర్లు పోలీసుల సూచనలు తప్పక పాటించాలని అన్నారు.

## ఇసుక లారీలను నియంత్రించాలి

మంగపేట, మే 9 : ప్రమాదాలకు కారణమవుతున్న ఇసుక లారీలను నియంత్రించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు గాదె శ్రీనివాసాచారి అధికారులను కోరారు. ఈ మేరకు ఆయన శనివారం మాట్లాడారు. రోడ్లపై నిత్యం ఇష్టారాజ్యంగా ఇసుక లారీలను నిలపడం వల్ల మండల ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. సమావేశంలో మండల అధ్యక్షుడు శ్రీను, ప్రధాన కార్యదర్శి సంపత్ తదితరులు పాల్గొన్నారు.



రామచంద్రు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆదివాసీ నాయకపోడ్‌లు

## మద్ది రామచంద్రుకు నివాళి

ములుగురూరల్, మే 10 : ములుగు జిల్లా కేంద్రంలో మద్ది రామచంద్రు వర్ధంతిని ఆదివాసీ నాయపోడు సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. రామచంద్రు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్, జిల్లా, రాష్ట్ర నాయకులు ఆకుల రవి, కొత్త లక్ష్మయ్య, సదయ్య, రమేశ్, కే రమేశ్, సారయ్య, నరేశ్, చిర్ర రాజేందర్, సంజీవ, రవి, రాజు, లక్ష్మణ్, సమ్మయ్య, సరోజన, సుభద్ర, స్వరూప, చిరసారక్క, ఎం రమేశ్, శ్రీధర్, శేఖర్ ఉన్నారు.

## ఉద్యోగులు అంకితభావంతో పని చేయాలి

**సింగరేణి జీఎం రాజేశ్వర్‌రెడ్డి**

కృష్ణకాలనీ, మే 10 : సంస్థలో కొత్తగా ఉద్యోగాల్లో చేరినవారు అంకిత భావం, క్రమశిక్షణతో పనిచేసి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని సింగరేణి భూపాలపల్లి ఏరియా జీఎం రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సంస్థలో నూతనంగా చేరిన 21మంది ఉద్యోగులకు శనివారం ఆయన నియామక ఉత్తర్వులు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ మహిళా కార్మికులు భూగర్భ గనుల్లో విధులు నిర్వర్తించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. సంస్థలో యువ శక్తి పెరుగుతుందని, రక్షణతో కూడిన ఉత్పత్తికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏరియా ఎస్ వోటూ జీఎం ఎస్ కవీంద్ర, ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్, సీనియర్ పీవో శ్రావణ్‌కుమార్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేశ్, ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ కమిటీ మెంబర్ బొడ్డు అశోక్ పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

మంగపేట, మే 9 : తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఉద్యమ కారుల సంఘం మండల అధ్యక్షుడు గాదె శ్రీనివాసాచారి కోరారు. ఈ మేరకు ఆయన శనివారం మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్న డిమాండ్‌తో హనుమకొండలో జరుగుతున్న ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశానికి తరలి వెళ్లినట్లు తెలిపారు. రౌండ్ టేబుల్ సమావేశానికి తరలిన వారిలో జిల్లా ఉపాధ్యక్షుడు కుంట ఏడుకొండలు, మండల ఉపాధ్యక్షుడు ఈదునూరి రవీందర్, మండల గౌరవ అధ్యక్షులు మలికంటి శంకర్, మండల గౌరవ సలహాదారులు గూడా వాసుదేవమూర్తి, లొడంగి లింగయ్య, బియ్యం శ్రీను, యాకూపాషా, లొడంగి మురళి, కాటూరి సుగుణ, గుండు సరోజనమ్మ ఉన్నారు.

## ఘనంగా లక్ష్మీనర్సింహుడి బ్రహ్మోత్సవాలు

**వేడుకకు ముక్కోటి దేవతలకు ఆహ్వానం**



ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

మంగపేట, మే 10 : మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనర్సింహుడి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. భద్రాచలం ఆలయ వేద పండితులు అమరవాది మురళీ కృష్ణమాచార్యుల బృందం ఆధ్వర్యంలో శనివారం ధ్వజారోహణ క్రతవును మేళవాయిద్యాల నడుమ, వేదమంత్ర యుక్తంగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణానికి సంబంధించి ముక్కోటి దేవతలకు ఆహ్వానం పంపేందుకే గరుడ పటాన్ని మంత్రోచ్చరణ నడుమ ధ్వజస్తంభంపైకి ఆవిష్కరించారు. అనంతరం గరుడ ప్రసాదాన్ని భక్తులు పంచారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, తీర్థ ప్రసాద వినియోగం కార్యక్రమాలను అర్చక బృందం శాస్త్రోకంగా నిర్వహించారు. నేడు(ఆదివారం) లక్ష్మీనర్సింహస్వామి ఎదుర్కోలు వేడుక, గరుడ వాహన సేవ నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు. ఉత్సవాల్లో ఈవో సత్యనారాయణ, ఉత్సవ కమిటీ చైర్మన్ ఎర్రంగారి సురేశ్, ఆలయ అర్చక, సిబ్బంది రాజశేఖరశర్మ, పవన్‌కుమార్ ఆచార్యులు, ఈశ్వర్‌చందుశర్మ, వెంకటనారాయణశర్మ, మురళీశర్మ, సీతారాములు, సుధీర్, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మంగపేట, మే 10 : మండలంలోని నర్సింహసాగర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బెల్లి కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు సమకూర్చిన రూ.20వేలు ఈ సందర్భంగా వారు బాధిత కుటుంబానికి అందజేశారు. అనంతరం కుమార్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కాకులమర్రి ప్రదీప్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ తోట రమేశ్, సీనియర్ నాయకులు తాటి కృష్ణ, తుమ్మ మల్లారెడ్డి, కొమరం ధనలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ కాడబోయిన నరేందర్, పూజారి శ్రీనివాస్, దంతనపల్లి నరేందర్, కూర్బన్ ఆలీ, చిలకమర్రి రాజేందర్, చల్లగురుగుల తిరుపతి, యగ్గడి అర్జున్, గౌని రమేశ్, జనార్దన్, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి గుడివాడ శ్రీహరి, తిమ్మంపేట ఇన్‌చార్జి పూజారి సతీశ్, లవణ్‌కుమార్, పోగు ఆదినారాయణ, అంతటి వెంకటేశ్, జీగాట శ్రీనివాస్, నైనారపు కేశవులు, కంద్ర వెంకటేశ్వర్లు, రేసు కుమార్, ఎంబటి సతీశ్ పాల్గొన్నారు.

## దళితబంధు నిధులు వెంటనే విడుదల చేయాలి



నినాదాలు చేస్తున్న దళిత బంధు సాధన సమితి సభ్యులు

కాటారం/మల్హర్, మే 10 : దళితబంధు రెండో విడత జాబితాను ప్రకటించి నిధులు వెంటనే విడుదల చేయాలని దళితబంధు సాధన సమితి డిమాండ్ చేసింది. కాటారం మండలకేంద్రం, మల్హర్ మండలం రుద్రారం గ్రామంలో శనివారం వేర్వేరుగా నిరసన చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నరలో ఎన్నోసార్లు ప్రజావాణితో పాటు మంత్రులకు వినతిపత్రాలు సమర్పించినా పెడచెవిన పెడుతున్నారన్నారు. అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని వెంటనే అమలు చేసి దళితులకు రూ.12లక్షలు ఇవ్వాలని కోరారు. లేకపోతే ముఖ్యమంత్రి కాళేశ్వరం పర్యటనను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో దళితబంధు సాధన సమితి జిల్లా అధ్యక్షుడు నముండ్ల సంపత్ మహారాజ్, బొబ్బిలి వెంకన్న, పులి రామన్న, రాజేందర్, ముత్తన్న, సడవలి పాల్గొన్నారు.



క్రికెట్ శిబిరం వద్ద క్రీడాకారులతో ఏరియా జీఎం రాజేశ్వర్‌రెడ్డి

## క్రీడలతో క్రమశిక్షణ

కృష్ణకాలనీ, మే 10 : క్రీడలతో క్రీడాకారులకు క్రమశిక్షణ అలవడుతుందని సింగరేణి భూపాలపల్లి ఏరియా జీఎం రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. అంబేద్కర్ క్రీడామైదానంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేసవిలో నిర్వహిస్తున్న ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాన్ని శనివారం సీఐ డీ నరేశ్‌కుమార్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం జీఎం మాట్లాడుతూ సింగరేణి క్రీడాకారులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నదన్నారు. సీఐ మాట్లాడుతూ యువత మత్తు పానీయాలు, వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, సీనియర్ పీవో శ్రావణ్‌కుమార్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, జిమ్ కోచ్ శ్రీనివాస్‌రెడ్డి, హెచ్‌సీఏ భూపాలపల్లి డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ బట్టు కర్ణాకర్, కోచ్‌లు రాజ్‌కుమార్, తిరుపతి పాల్గొన్నారు.

## నేటి నుంచి లక్ష్మీదేవర జాతర ప్రారంభం

కన్నాయిగూడెం, మే 10 : మండలంలోని బుట్టాయిగూడెంలో నేడు లక్ష్మీదేవర విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం జాతర మొదలవుతుంది. ఈ సందర్భంగా లక్ష్మీదేవర కమిటీ సభ్యులకు చింతగూడెం మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దుర్గం నారాయణ శనివారం కలిసి టీ షర్టులు వితరణ చేశారు. నేటి నుంచి మూడు రోజులు జరుగనున్న కార్యక్రమానికి అన్ని గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నారాయణ విజ్ఞప్తి చేశారు.

## ధాన్యం కొనుగోలు చేయాలి

**భూపాలపల్లి అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్**

గణపురం, మే 10 : కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని లక్ష్మిరెడ్డిపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. నిబంధనల మేరకు కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలన్నారు. రైతులకు సకాలంలో డబ్బులు జమ కావాలంటే ట్యాబ్‌లో వారి వివరాలు నమోదు చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్ ఉన్నారు.

## తునికాకు కూలీలను ఆదుకోవాలి

ఏటూరునాగారం, మే 10 : విష పురుగు కాటుకు గురైన తునికాకు కూలీలను ఆదుకోవాలని నాయకపోడు సేవ సంఘం రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు బొల్లెం సారయ్య అన్నారు. శనివారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. గోవిందరావుపేట మండలంలో చింత చంద్రకళ తునికాకు సేకరణకు వెళ్లి పాము కాటుకు గురైందని, ఆమెకు ప్రైవేట్ ఆస్పత్రిలో మెరుగైన వైద్యం అందించే విధంగా అధికారులు చొరవ చూపాలని కోరారు. తునికాకు కూలీలకు ప్రమాద బీమా సౌక ర్యం కల్పించాలన్నారు. వన్య ప్రాణుల దాడిలో గాయపడితే తక్షణమే పరిహారం అందించాలన్నారు. లేదంటే తునికాకు తెంపకుండా అడ్డుకుంటామన్నారు.

## ఇష్టారాజ్యంగా సీసీ రోడ్లు

**విద్యుత్ స్తంభాలు తొలగించకుండా పనులు**



విద్యుత్ స్తంభాల మధ్య నుంచి వేసిన సీసీ రోడ్డు



రోడ్డుకు అడ్డుగా ఉన్న టాయిలెట్స్

ఏటూరునాగారం, మే 10 : మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల పనులు ఇష్టారాజ్యంగా చేపడుతున్నారని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు దేపాక శ్రీరాం, యువజన సంఘం నాయకుడు వావిలాల కిశోర్ ఆరోపించారు. శనివారం వారు ఇదే రోడ్డును రెండు సంవత్సరాల క్రితం కొంత దూరం వేశారని, ఆ రోడ్డుపైనే కొంత దూరం వరకు మళ్లీ రోడ్డు వేయడంతో పాటు విద్యుత్ స్తంభాలు, టాయిలెట్స్, మరుగు దొడ్లు అడ్డుగా ఉన్నప్పటికీ వాటిని తొలగించకుండానే పనులు చేయడమేంటని ప్రశ్నిస్తున్నారు. కనీసం ఇంజినీరింగ్ అధికారులు పట్టించుకోకపోవడమేంటని అన్నారు. రోడ్డుపై రోడ్డు వేయడంతో తమ ఇండ్లు కిందికి అవుతున్నాయని, వర్షం కురిస్తే ఇండ్లల్లోకి వరద వచ్చే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంజినీరింగ్ అధికారులకు ఫోన్ చేస్తే స్పందించడం లేదని వాపోయారు. రోడ్డుకు ఇరువైపులా బర్మ్స్ కూడా వేయడం లేదన్నారు. రోడ్డు పనులపై పర్యవేక్షణ చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న జవాన్ ప్రశాంత్, గ్రామస్తులు

## దేశం కోసం జవాన్ వీరమరణం

ములుగురూరల్, మే 10 : దేశరక్షణకు పాక్‌తో పోరాడిన జవాన్ మురళీనాయక్ వీరమరణం పొంది భరతమాత బిడ్డగా నిలిచాడని ఆర్మీ జవాన్ ఎన్నిండ్ల ప్రశాంత్ అన్నారు. ఇటీవల సెలవులపై స్వగ్రామమైన కాసిందేవిపేటకు వచ్చిన ఆయన శనివారం రాత్రి గ్రామస్తులతో కలిసి మురళీనాయక్ మృతికి సంతాపంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం మురళీనాయక్ చిత్రపటం వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. దేశ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. తనకు రిటర్న్ కాల్ వచ్చినందున నేడు విధులకు హాజరయ్యేందుకు బయలుదేరి వెళ్తున్నట్లు వివరించారు. ర్యాలీలో గ్రామస్తులు ఎన్నిండ్ల ప్రదీప్, గుండాల రఘు, రితీశ్, గుండాల రఘు, పూర్ణయ్య, అశోక్, సంపత్, రంజిత్, రాజు, రవిరామన్, శ్రీను, పార్థు, లవన్, సుజిత్, అజిద్ పాల్గొన్నారు.

**సైనికులకు మద్దతుగా హనుమాన్ మాలధారుల పూజలు**

కాటారం/ గణపురం, మే 10 : మండలంలోని చిదినేపల్లి భక్తాంజనేయస్వామి ఆలయంలో పలువురు హనుమాన్ మాలధారులు శనివారం భారత సైనికులకు మద్దతుగా ప్రత్యేక పూజలు చేశారు. ఆంజనేయస్వామికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేసి ఉగ్రదాడులకు ఊతం ఇస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పడానికి, ఉగ్రమూకల శిబిరాలను ధ్వంసం చేయడానికి భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని కోరారు. కార్యక్రమంలో చిదినేపల్లి, ప్రతాపగిరి జీపీలకు చెందిన పలువురు హనుమాన్ మాలధారులు పాల్గొన్నారు. అలాగే గణపురం మండలం చెల్పూరు రామాలయంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఊర నవీన్‌రావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ



బాధితులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర

గణపురం, మే 10: మండలకేంద్రానికి చెందిన ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బోయిని సాంబయ్య కూతురు మాల పూజిత ఇటీవల మృతి చెందింది. శనివారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె మృతికి గల వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతె కర్ణాకర్‌రెడ్డి, జన్నయ్య, మాజీ సర్పంచ్ కట్ల ప్రశాంతీ శంకరయ్య, మామిండ్ల సాంబయ్య, మల్లికార్జున్, యూత్ నాయకులు గాజర్ల చింటు, హఫీజ్, వాజీద్, చక్రి, అభి ఉన్నారు.

## ప్రేమ వివాహం నచ్చక సోదరిపై కత్తితో దాడి

**అడ్డు వచ్చిన అత్తకు తీవ్రగాయాలు**

గణపురం, మే 10 : సోదరి ప్రేమ వివాహం చేసుకోవడాన్ని జీర్ణించుకోలేక ఓ యువకుడు ఆమెపై కత్తితో దాడి చేసిన ఘటన చెల్పూర్‌లో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన భాషబోయిన రాజయ్య కూతురు జ్యోతి అదే గ్రామానికి చెందిన కౌటం ప్రశాంత్‌ను ఐదు నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకుంది. అనంతరం వేరే చోట నివాసం ఉండి ఇటీవల అత్తగారి ఇంటి వద్ద ఉంటున్నది. కాగా, వారి ప్రేమ వివాహం నచ్చని జ్యోతి సోదరుడు సాయి సోదరి, ప్రశాంత్‌పై కత్తితో దాడి చేయగా అడ్డు వచ్చిన ప్రశాంత్ తల్లి లక్ష్మి, జ్యోతికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని వెంటనే కుటుంబ సభ్యులు భూపాలపల్లి వంద పడకల ఆసుపత్రికి తరలించారు, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

కాటారం, మే 10 : మహాముత్తారం మండలం బోర్లగూడెం గ్రామానికి చెందిన గుండం సాగర్‌పై దాడికి పాల్పడిన నిందితులపై అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డిని శనివారం కలిసి దాడి వివరాలు వివరించగా, విచారణ జరిపించి తప్పకుండా అట్రాసిటీ కేసు నమోదు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. డీఎస్పీని కలిసిన వారిలో తుడుందెబ్బ నాయకులు రామినేని సురేందర్, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్, బాధితులు పాల్గొన్నారు.

## భూమాత రైతు సంక్షేమ సంఘం జిల్లా కమిటీ

కృష్ణకాలనీ, మే 10 : భూ మాత రైతు సంక్షేమ సంఘం జిల్లా పూర్తి కమిటీని శనివారం జిల్లా అధ్యక్షుడు మేకల దశరథం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా వేశాల సాంబయ్య, ఉపాధ్యక్షులుగా దానవేన రాజయ్య, గుండ రవీందర్, బండ రవీందర్, సహాయ కార్యదర్శులుగా చేపూరి దేవరాజ్, మన్మధరావు, కోశాధికారిగా బీల్ల సుధాకర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా గంపల రామన్న, దేవేందర్, పంతకాని సడవలి, పుప్పాల రాజును ఎన్నుకున్నారు.

## కాలువలోకి దూసుకెళ్లిన టిప్పర్

భూపాలపల్లి రూరల్, మే 10 : టిప్పర్ లారీ అదుపు తప్పి కాలువలోకి దూసుకెళ్లిన ఘటన భూపాలపల్లి పట్టణంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం మైసమ్మ గుడి వద్ద శనివారం తెల్లవారు జామున అదుపుతప్పి టిప్పర్ లారీ కాలువలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ స్వల్ప గాయాలయ్యాయి. ఆ సమయంలో రోడ్డుపై ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. తరచూ మైసమ్మ దేవాలయం వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని, అధికారులు స్పందించి రోడ్డు వెడల్పు పనులు చేపట్టాలని స్థానిలు కోరుతున్నారు.

## డివైడర్లకు జీపీ సిబ్బందితో పెయింటింగ్

మహదేవపూర్, మే 10 : మండలకేంద్రంలో పలువురు జీపీ సిబ్బంది శనివారం ప్రధాన రహదారి డివైడర్లకు పెయింటింగ్ వేశారు. పెయింటర్ చేయాల్సిన పనులను నిధులు లేవని సిబ్బందితో చాకిరి పనులు చేయించడం దారుణమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంపై గ్రామ కార్యదర్శి కల్పనను వివరణ కోరగా మే 15 నుంచి 26 వరకు కాళేశ్వరంలో నిర్వహించనున్న సరస్వతీ పుష్కరాల నేపథ్యంలో డివైడర్లకు పెయింటింగ్ వేయించామన్నారు. జీపీలో నిధులు లేకపోవడంతో పెయింటర్లను పిలువలేదని చెప్పడం గమనార్హం.

## గోవుల అక్రమ రవాణా అడ్డగింత

మహదేవపూర్, మే 10 : మహారాష్ట్ర నుంచి మండలకేంద్రంలోని గోదావరి ఒడ్డు గుండా అక్రమంగా మూడు గోవులను ఓ వాహనంలో తరలిస్తుండగా హిందూ సంఘాల నాయకులు అడ్డుకున్నారు. గోవులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోవుల అక్రమ రవాణాకు పాల్పడితే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పునావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## విద్యుదాఘాతంతో పశువులు మృతి

మల్హర్/ వెంకటాపూర్/ కృష్ణకాలనీ, మే 10 : ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని వేర్వేరు మండలాల్లో విద్యుదాఘాతంతో మూడు పశువులు మృతి చెందాయి. మల్హర్ మండలం అన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన జాటోత్ సారయ్యకు చెందిన దుక్కిటెద్దు, వెంకటాపూర్ మండలకేంద్రానికి చెందిన ఉడుత రవి పాడి గేదె, భూపాలపల్లి మున్సిపల్ పరిధి వేశాలపల్లిలో బోయిని కొమురయ్య పాడి గేదె శనివారం మేతకు వెళ్లాయి. ఈ క్రమంలో పొలాల్లోని విద్యుత్ వైర్లు తెగి పడడంతో వాటికి తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు చెప్పారు. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.